www.prajasakti.com
ప్రజాశక్తి
బుధవారం 1 నవంబర్ 2023

ఆర్‌టిసి బస్సుల్లోనే సురక్షిత ప్రయాణం

విజేతలకు బహుమతులు ప్రదానం చేస్తున్న అధికారులు

ప్రజాశక్తి-పీలేరు: సురక్షిత ప్రయాణం ఒక్క ఆర్టీసి బస్సుల్లో మాత్రమే సాధ్యమని పీలేరు మౌర్య కంటి ఆసుపత్రి నిర్వాహకులు డాక్టర్ దేవులపల్లి మౌర్యా రెడ్డి తెలిపారు. మంగళవారం స్థానిక ఆర్టీసీ బస్టాండ్ లో పీలేరు-టి.సుండుపల్లి, సోమల-కలకడ బస్సు రూట్లలో ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం చేసిన ప్రయాణికుల టికెట్లపై లక్కీ డిప్ తీశారు. ఈ డిప్పులో ఇరు మార్గాల్లోని ప్రయాణికులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను ప్రధానం చేశారు. టి.సుండుపల్లి రూట్‌కు చెందిన విజేతల్లో తిమ్మసముద్రం వాసి ఎస్.రాజావుల్లా, గర్నిమిట్టకు చెందిన ఎం.నబి, పీలేరు వాసి టి.రమేష్ ఉన్నారు. సోమల-కలకడ మార్గం ప్రయాణికుల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ విజేతలుగా సోమల వాసి ఎస్.రహంతుల్లా, మదనపల్లి ప్రయాణికుడు శ్రీరాములు, కలికిరికి చెందిన ఆర్.అనితాజ్ ఎంపికయ్యారు. ఈ బహుమతులను పీలేరు మౌర్య కంటి వైద్యశాల అధినేత, కంటి వైద్య నిపుణులు డాక్టర్ దేవులపల్లి మౌర్య రెడ్డి సహకారంతో విజేతలకు బహుమతులు ప్రధానం చేసినట్లు డిపో మేనేజర్ బండ్ల కుమార్ చెప్పారు. కార్యక్రమంలో పీలేరు డిపో అసిస్టెంట్ మేనేజర్ సుబ్బమ్మ, టిఐ-2 రెడ్డెప్ప, టిఐ-3 ఎస్ఎండి హనీఫ్ పాల్గొన్నారు.

శిలాఫలకానికే పరిమితమైన 'ఉక్కు'

అభివాదం తెల్పుతున్న సిపిఎం నాయకులు

- కృష్ణా వాటాపై 'సీమ'కు అన్యాయం
- కెసి, తెలుగుగంగకు నీరెలా వస్తుంది?
- బడా నాయకుల చేతుల్లో వేల ఎకరాలు
- మైదుకూరు ప్రజా రక్షణభేరి సభలో సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎం.ఎ.గఫూర్

బహిరంగ సభలో మాట్లాడుతున్న ఎం.ఎ.గఫూర్

ప్రజాశక్తి-కడప ప్రతినిధి/చాపాడు

విభజన చట్టంలోని హామీ అయిన కడప ఉక్కు పరిశ్రమ శిలాఫలకానికే పరిమితమైందని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎం.ఎ.గఫూర్ అన్నారు. జిల్లాలో సిపిఎం ఆధ్వర్యంలో చేపట్టిన ప్రజా రక్షణభేరి బస్సు యాత్ర రెండో రోజు నంద్యాల జిల్లా నుంచి కడప జిల్లా మైదుకూరుకు మంగళవారం రాత్రికి చేరుకుంది. తొలుత సిపిఎం ప్రజా రక్షణభేరి బస్సు యాత్రకు పట్టణ శివారు నుంచి బైక్ ర్యాలీతో స్వాగతం పలికారు. యాత్ర బంద సభ్యులకు సిపిఎం నాయకులు ఘన స్వాగతం పలికారు. మూడు రోడ్ల కూడలి నుంచి బహిరంగ సభ జరిగే ప్రాంతం వరకు ర్యాలీ నిర్వహించారు. బద్వేలు రోడ్డులోని క్లాత్ మార్కెట్ వద్ద సభ నిర్వహించారు. బస్సు యాత్ర ఉత్సాహాన్ని నింపింది. నాయకుల ప్రసంగాలు రైతులు, ఉద్యోగ, కార్మిక వర్గాలను ఆలోచింపజేశాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక నినాదాలు మారుమోగాయి. ప్రజా నాట్యమండలి కళాకారులు నృత్యాలు, పాటలు ప్రదర్శిం చారు. మైదుకూరులో నిర్వహించిన బహిరంగ సభలో గఫూర్ మాట్లాడుతూ జిల్లాలో నీటి వనరులు ఉన్నప్పటికీ ప్రభుత్వాలు అసమర్థత వల్ల ఉపయోగించుకోలేకపోతున్నారని పేర్కొన్నారు. కృష్ణా జలాలపై తమకు హక్కు లేదని కెసిఆర్‌కు అనుకూలంగా మాట్లాడటం తెలంగాణ ప్రభుత్వానికి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి రాష్ట్రాన్ని పణంగా పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కెసికి, తెలుగుగంగకు, గాలేరు-నగరికి నీరు ఎక్కడ నుండి వస్తుందని ప్రశ్నించారు. కాశినాయన మండల పరిధిలో వేల ఎకరాలు బడా నాయకుల చేతుల్లో ఉన్నాయని తెలిపారు. రాష్ట్ర సింహంగా చెప్పుకునే సిఎం ఢిల్లీకి వెళ్ళినప్పుడు కేంద్రం వద్ద గ్రామ సింహంగా వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలో జగన్మోహన్‌రెడ్డి, చంద్రబాబు నాయుడు సిఎం సీటు కోసం కొట్లాడుతున్నారు తప్ప ప్రజా సంక్షేమం కోసం కాదని విమర్శించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి స్కీమ్ వర్కర్లకు సంక్షేమ పథకాలను వర్తింపజేయడం లేదని రూ.పది వేలతో స్కీం వర్కర్లు ఎలా బతకగలరని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి రూ.పది వేలతో ఒక నెల బతకగలరా అని నిలదీశారు. ఇసుక, మద్యం అమ్మకల్లో వచ్చిన ఆదాయం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి పోతుందని, వైసిపి ప్రభుత్వం బందిపోట్ల ముఠాగా తయారైందని ఘాటుగా విమర్శించారు. ముఖ్యమంత్రి ప్రజల సమస్యలపై ఆలోచించడం లేదని రాష్ట్రంలో ప్రజలు పార్టీల వారీగా విడిపోయారని తెలుగుదేశం, వైసిపి వలన ప్రజలకు ఒరిగేది ఏం లేదన్నారు. టిడిపి బిజెపి ఉచ్చులో నుంచి బయటకు వచ్చి పోరాడాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

బస్సుయాత్ర నాయకులకు స్వాగతం పలుకుతున్న జిల్లా నాయకత్వం

వ్యవసాయ కూలీలను ఆదుకోవాలి

- సిపిఎం రాష్ట్ర నాయకులు శివనాగరాణి

ప్రభుత్వం వ్యవసాయ కూలీలను ఆదుకునే పరిస్థితి కనపడడం లేదని సిపిఎం రాష్ట్ర నాయకులు శివ నాగరాణి అన్నారు. దేశంలో కూలీలకు సమాన వేతనం అందడం లేదని కేరళలో రూ.350 ఉపాధి కూలీ అందుతుంటే మన రాష్ట్రంలో రూ.200 కూడా అందడం లేదన్నారు. జిల్లాలో వేల ఎకరాల అసైన్డ్ భూమి అందుబాటులో ఉందని పంపిణీకి ప్రభుత్వం చర్యలు చేపట్టడం లేదన్నారు. రాష్ట్రంలో పనులు లేవని దీనితో వలసలు పెరుగుతున్నాయన్నారు. చదువుకున్న వారికి ఉపాధి లేక పక్క రాష్ట్రాలకు వెళుతున్నారన్నారు.

అన్నివిధాలా వెనుకబడిన మైదుకూరు

- సిపిఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్

మైదుకూరు నియోజక వర్గం అన్ని విధాల వెనుకబడి ఉండిందని సిపిఎం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్ అన్నారు. ఈ ప్రాంతం పూర్తిగా వ్యవసాయం మీద ఆధారపడి ఉందని రాజోలి ఆనకట్ట ఏర్పాటుకు ప్రభుత్వం వెంటనే కృషి చేయాలన్నారు. 50 వేల ఎకరాలలో పంటలు ఎండిపోతున్నాయని ప్రభుత్వం రైతులను ఆదుకోవాలని సూచించారు. కెసి కెనాల్ స్థిరీకరణకు గుండ్రేవుల రిజర్వాయర్ ఏర్పాటు చేయాలన్నారు. తెలుగుగంగ పిల్ల కాలువలను ఏర్పాటు చేసి రైతులకు సాగునీరు అందివాలన్నారు. కెపి ఉల్లి రైతులను ఆదుకునేందుకు శాశ్వత కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలన్నారు. పాడి పరిశ్రమను ప్రోత్సహించేందుకు పాలశీతలీకరణ కేంద్రాన్ని ఏర్పాటు చేసి దాణా కేంద్రాన్ని పునరుద్ధరించాలన్నారు. మైదుకూరు మున్సిపాలిటీలో ఆధునిక డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేసి కనీస మౌలిక వసతులకు నోచుకోని పేదల కాలనీలు అభివృద్ధి పరచాలన్నారు. బస్సు యాత్ర రాత్రికి బద్వేలుకు చేరుకుంది. కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ప్రభాకర్‌రెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు కె.ఉమామహేశ్వర రావు, భాస్కరయ్య, అనిల్ కుమార్, రమాదేవి, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జి.శివకుమార్, జిల్లా కమిటీ సభ్యులు కె.సత్యనారాయణ, వి.అన్వేష్, కాశినాయన మండల కార్యదర్శి వై.పోలయ్య, బి.మఠం మండలం కార్యదర్శి గోవిందు, ఐద్వా జిల్లా కార్యదర్శి ముంతాజ్ బేగం, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, ఉపాధ్యక్షులు సునీల్, రాహుల్, జిల్లా మున్సిపల్ వర్కింగ్ ప్రెసిడెంట్ విజయ్ కుమార్, ఖాజీపేట సిపిఎం నాయకులు వెంకటసుబ్బయ్య, మైదుకూరు మండల నాయకులు షరీఫ్, భీముడు, గురువయ్య, సుధాకర్, గంగయ్య, ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు అజయ్, నాయకులు, ప్రజలు, రైతులు, ఉద్యోగులు, కార్మికులు పాల్గొన్నారు.

బహిరంగ సభకు హాజరైన ప్రజలు, పార్టీ నాయకులు

ప్రభుత్వాల వ్యతిరేక విధానాలపై పాటపాడుతూ నృత్యం చేస్తున్న ప్రజానాట్యమండలి కళాకారులు

చెల్లింపులను వేగవంతం చేయాలి : కలెక్టర్

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ గిరీష

ప్రజాశక్తి - రాయచోటి

జిల్లాలోని ముదివేడు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్, ఎన్‌హెచ్ 71, ఎన్‌హెచ్ 42కు సంబంధించి పరిహారం చెల్లింపులను వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ గిరీష సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం రాయచోటి కలెక్టరేట్‌లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాలులో జిల్లాలోని ముదివేడు బ్యాలెన్స్ రిజర్వాయర్, ఎన్‌హెచ్ 71, ఎన్‌హెచ్ 42 పరిహారం చెల్లింపు ప్రగతిపై అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ముదివేడు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌కు సంబంధించి మొత్తంగా 1074.63 ఎకరాలు అవసరం కాగా వందశాతం భూసేకరణ చేశారని చెప్పారు. పరిహారం, పునరావాస కార్యక్రమాలను ముమ్మరం చేయాలని ఎస్‌డిసి సంబంధిత తహశీలార్లను ఆదేశించారు. ఎన్‌హెచ్ 71 మదనపల్లి నుంచి పీలేరు నాలుగు వరసల జాతీయ రహదారికి సంబంధించి 234.44 హెక్టార్లు భూసేకరణ పూర్తి చేశారని, ఇందుకు మొత్తంగా రూ.141.92 కోట్లు చెల్లించాల్సి ఉండగా రూ.117.58 కోట్లు లబ్ధిదారులకు పరిహారం పంపిణీ చేశారన్నారు. ఇంకను రూ24.34 కోట్లు చెల్లింపులు చేయాల్సి ఉందన్నారు. ములకలచెరువు నుంచి మదనపల్లి ఎన్‌హెచ్-42 కు సంబంధించి 45.037 హెక్టార్లకు 41.85 హెక్టార్లు భూసేకరణ చేయగా మిగిలిన 2.187 హెక్టార్లు కోర్టు పరిధిలో పెండింగ్‌లో ఉందన్నారు. కోర్టు కేసును త్వరితగతిన ముగించేలా అధికారులు కౌంటర్ అఫడవిట్ దాఖలు చేయాలని సూచించారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించి మొత్తంగా రూ.82.30 కోట్లు పరిహారానికి గాను రూ. 71.93కోట్లు చెల్లింపు చేశారని ఇంకనూ కేవలం రూ.10.37 కోట్లు చెల్లించాల్సి ఉందన్నారు. పరిహారం చెల్లింపులను వేగవంతం చేయాలని వారం వారం తప్పనిసరిగా ప్రగతి సాధించాలని తెలిపారు. ఆయా ప్రాజెక్టులలో భూసేకరణ పూర్తయినందున సహాయ పునరావాస కార్యక్రమాలను ముమ్మరం చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం వివిధ అంశాలలో కలెక్టర్ తగు సూచనలు జారీ చేశారు. సమావేశంలో డిఆర్ఒ సత్యనారాయణ, ఆర్‌డిఒ మురళి, హెచ్ఎంఎస్ఎస్ యూనిట్-2 ఎస్‌డిసి గోపాలకృష్ణ, సంబంధిత తహశీల్దాలు పాల్గొన్నారు.

8న విద్యా సంస్థల బంద్ : విద్యార్థి సంఘాలు

మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నరసింహ

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

కడప ఉక్కు పరిశ్రమ సాధనకు, విశాఖ ఉక్కు పరిశ్రమ పరిరక్షణ కోసం ఈనెల 8వ తేదీన విద్యా సంస్థల బంద్‌ను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ, పిడిఎస్‌యు నాయకులు పిలుపునిచ్చారు. మంగళవారం పట్టణంలోని గీతాంజలి జూనియర్ కళాశాలలో విద్యార్థి సంఘాలు రౌండ్ టేబుల్ సమావేశం ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నరసింహ అధ్యక్షత నిర్వహించారు. ఈసందర్భంగా పిడిఎస్‌యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివారెడ్డి మాట్లాడుతూ విశాఖ ఉక్కు ప్రయివేటీకరణ చేస్తాం, ఛత్తీస్‌ఘడ్‌లో మాత్రం ప్రయివేటీకరణ వ్యతిరేకం అంటూ అమిత్‌షా ద్వంద వైఖరిని ఖండించాలని పేర్కొన్నారు. 32 మంది విద్యార్థి యువజనల ప్రాణ త్యాగాలతో ఏర్పాటు చేసుకున్నటువంటి విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రయివేటీకరణ చేయాలనుకోవడం దారుణమని తెలిపారు. కడపలో ఉక్కు ఫ్యాక్టరీతోనే యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయన్నారు. అత్యంత వెనుకబడినటువంటి రాయలసీమ జిల్లాల అభివృద్ధి కావాలంటే రాష్ట్ర విభజన నేపథ్యంలో ఇచ్చినటువంటి హామీ మేరకు కడపలో ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాలని, దీని ద్వారానే రాయలసీమ జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఉపాధి, ఉద్యోగాలు లభిస్తాయని తెలిపారు. కార్యక్రమంలో పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షులు ఎస్.నాగేశ్వర, జిల్లా నాయకులు పృథ్వి లోకేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నరసింహ, జిల్లా ఉపాధ్యక్షులు రమణ, పట్టణ నాయకులు జంగయ్య, గౌరీశంకర్, హరి, ఎఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి కోటేశ్వరరావు, జిల్లా జాయింట్ సెక్రెటరీ బాలసుబ్రమణ్యం, నియోజకవర్గ కార్యదర్శి మహమ్మద్, నాయకులు హరి ప్రసాద్ పాల్గొన్నారు. **పీలేరు:** 8న విద్యా సంస్థల బంద్‌కు పిలుపునిస్తూ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు టిఎల్ వెంకటేష్, జక్కల వెంకటేష్, టిఎన్ఎస్ఎఫ్ నాయకులు ఎన్టీఆర్ నఫీస్, ముబారక్, ఎన్ఎస్‌యుఐ శ్రీకాంత్, సంపత్, డిబిఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు బద్దే భాను ప్రకాష్, జనసేన నాయకులు పవన్ కళ్యాణ్ పాల్గొన్నారు.

'సర్దార్' సేవలు మరువలేనివి : గిరీష

ర్యాలీని ప్రారంభిస్తున్న కలెక్టర్, ఎమ్మెల్యే, ఎస్పి

ప్రజాశక్తి- రాయచోటి

సర్దార్ వల్లభాయ్ పటేల్ సేవలు మరువలేనివని కలెక్టర్ గిరీష పేర్కొన్నారు. పటేల్ జయంతిని పురస్కరించుకొని జాతీయ ఐక్యత దినోత్సవం సందర్భంగా మంగళవారం ఉదయం జిల్లా పోలీస్ పర్యట గ్రౌండ్ నందు ఏక్తా రన్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ స్వాతంత్ర్యానికి ముందు, తర్వాత మన దేశానికి చేసిన సేవలను గుర్తుంచుకొని, ఆయన నడిచిన బాటలో మనమందరం నడవాలని ప్రజలకు సూచించారు. స్వాతంత్రం తరువాత మన దేశంలో ఉన్న 560 పైగా ఉన్న సంస్థానాలను ఒకటిగా చేసి భారతదేశాన్ని నిర్మించడంలో కీలకపాత్ర పోషించారని తెలిపారు. ఎంతో క్లిష్టమైన హైదరాబాద్ సంస్థానాన్ని ఆపరేషన్ పోలో ద్వారా భారతదేశంలో విలీనం చేసేందుకు ఆయన కృషి మరువలేని దానికి తెలిపారు. భారతదేశంలో స్టీల్ ఫ్రేమ్‌గా పిలవబడే భారత సివిల్ సర్వీసెస్ దేశ నిర్మాణంలో మరియు పరిపాలనలో ముఖ్యపాత్ర పోషించగలుగుతున్నాయి అంటే అది సర్దార్ పటేల్ వల్లనే సాధ్యమైందని తెలిపారు. ఎస్పి కృష్ణారావు మాట్లాడుతూ దేశ సమగ్రతను సమైక్యతను కాపాడేందుకు సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన సేవ మరువలేనిదని పేర్కొన్నారు. శాసనసభ వ్యవహారాల కర్త, రాయచోటి ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా దేశ సమగ్రతను సమైక్యతను గుర్తుంచుకునేందుకు యూనిటీ రన్ కార్యక్రమాన్ని నిర్వహించారని చెప్పారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆదర్శాలను కాపాడేందుకు కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పి రాజకమల్, మునిసిపల్ చైర్మన్ ఫయాజ్ బాష, అధికారులు, విద్యార్థిని విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.

ఘనంగా ఇందిరాగాంధీ వర్ధంతి

ఇందిరాగాంధీ చిత్ర పటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

ప్రజాశక్తి-రాయచోటి

దేశాన్ని నడిపించిన చరిష్మా గల, నిధాన పరమైన నిర్ణయాలు తీసుకోవడంలో ఇందిరాగాంధీకి ఎవరూ సాటి రారని డిసిసి అధ్యక్షులు షేక్ అల్లా బకష్ అన్నారు. మంగళవారం జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి ఇందిరా గాంధీ వర్ధంతిని తమ పార్టీ కార్యాలయంలో ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అల్లా బకాష్ మాట్లాడుతూ ఇందిరాగాంధీ ఉక్కుమహిళగా చరిత్ర సృష్టించిందని ఆయన కొనియాడారు అనంతరం పిసిసి రాష్ట్ర మైనార్టీ ఉపాధ్యక్షులు మహమ్మద్ రఫీ, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు చెన్న కృష్ణ, జిల్లా మైనార్టీ అధ్యక్షుడు ఆడిటర్ మన్సూర్ అలీ ఖాన్, కాంగ్రెస్ నేత బుల్లెట్ మహబూబ్‌బాషా ఇందిరా గాంధీ దేశానికి చేసిన సేవల గురించి ప్రసంగించారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు ఖాదర్ ఖాన్, జిల్లా మైనార్టీ కార్యదర్శి యహియాబాష, ఆర్‌టిఐ జిల్లా అధ్యక్షులు అమీర్‌బాష, మైనార్టీ నాయకులు యహియాబాష, దర్బార్‌బాష, శర్వాణి ఫారుక్, దినకర్, సంబేపల్లె మండల బిసి అధ్యక్షుడు వెంకటేష్, రాయచోటి, చిన్నమండెం, మండల అధ్యక్షులు రమణ, నూరుల్లా, యువజన కాంగ్రెస్ ఇమ్రాన్, కృష్ణ, గోపి, రఫీక్, ఇర్ఫాన్, సలీం పాల్గొన్నారు. **మదనపల్లె అర్బన్ :** మాజీ ప్రధాన మంత్రి ఇందిరాగాంధీ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఇందిరమ్మ విగ్రహానికి మదనపల్లె నియోజకవర్గ బాధ్యులు రెడ్డి సాహెబ్ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ పాలనలో గరీబి హటావో నినాదంతో పేదలకు పక్కా ఇళ్లు నిర్మాణం చేశారని గుర్తు చేశారు. ఎఐసిసి హ్యూమన్ రైట్స్ నేషనల్ జనరల్ సెక్రటరీ నడిమింటి చంద్రకళమాట్లాడుతూ మహిళకు ఎక్కడ అన్యాయం జరగకుండా న్యాయం జరిగే విధంగా సేవలు అందిస్తామని పేర్కొన్నారు. రెడ్డి సాహెబ్ ఆధ్వర్యంలో యువత కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారిని సాధారంగా పార్టీలోకి ఆహ్వానిస్తూ కండువాలు వేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ మీనా కుమారి, వై.సురేంద్రరెడ్డి, డాక్టర్ ఎస్.కె.బాషా, మహబూబ్ పీర్, మహమ్మద్ అలీ, అల్లాబక్షు, పి.పాలేటి, ఖాసింవల్లి, సయ్యద్ బేగ్, సోను, పవన్, రాజేష్, వినోద్, బయ్యారెడ్డి పాల్గొన్నారు.

ప్రజా రక్షణభేరిని జయప్రదం చేయండి : సిపిఎం

పోస్టర్లు ఆవిష్కరిస్తున్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈ నెల 15వ తేదీన విజయవాడలో నిర్వహించే ప్రజా రక్షణభేరిలో ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా పాల్గొని జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చిట్వేలి రవికుమార్ పిలుపునిచ్చారు. మంగళవారం సిపిఎం ఆధ్వర్యంలో ఆర్అండ్‌బి బంగ్లాలో ప్రజా రక్షణభేరి పోస్టర్లను పత్రాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రాన్ని విడగొట్టి పదేళ్ళు కావస్తున్నా ప్రత్యేక హోదా, పోలవరం జాతీయ ప్రాజెక్టు, కడప ఉక్కు ఫ్యాక్టరీ, రామాయపట్నం మేజర్ పోర్టు, రాజధాని నిర్మాణం, రాయలసీమ, ఉత్తరాంధ్ర ప్రాంతాలకు ప్రత్యేక ప్యాకేజీ,కేంద్ర విద్యా సంస్థల ఏర్పాటు, రైల్వే జోన్ వంటి విభజన హామీలలో కేంద్ర ప్రభుత్వం ఏ ఒక్కటీ అమలు చేయలేదన్నారు. అరచేతిలో స్వర్గం చూపించి ప్రజలను నిట్ట నిలు వునా ముంచిన బిజెపి ప్రభుత్వం విశాఖ ఉక్కును తగనమ్మడానికి ప్రయత్నిస్తోందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి ఏమాత్రం తీసిపోనంటూ కార్పొరేట్ సేవలో తరిస్తున్నారని ఆరోపించారు. కృష్ణపట్నం, గంగవరం మేజర్ ప్రాజెక్టులతో పాటు రాష్ట్ర ప్రజల సంపదను ఒక్కొక్కటిగా అదానికి నైవేద్యం చెల్లిస్తున్నారన్నారు. రాజధాని నిర్మాణం పూర్తి చేయడం చేతగాక వికేంద్రికరణ పేరుతో మూడు రాజధానుల జపం చేస్తున్నారన్నారు. కేంద్రం చెప్పినట్లల్లా ఆడుతూ ప్రజలపై మోయలేని భారాలు మోపుతున్నారని తెలిపారు. విద్యుత్ ఛార్జీల పెను భారం, మోటార్లకు మీటర్లు, ఆస్తి పన్ను, చెత్త పన్ను వంటి పెను భారాలతో ప్రజల నడ్డి విరుస్తున్నారని తెలిపారు. రాష్ట్రానికి ద్రోహం చేసిన మతోన్మాద బిజెపిని ఓడించడానికి, ప్రభుత్వ ప్రజా వ్యతిరేక, నిర్బంధ విధానాలపై పోరాడటానికి తలపెట్టిన ప్రజా రక్షణభేరికి తరలిరావాలని కోరారు. కార్యక్ర మంలో సిపిఎం నాయకులు నరసింహ, రమణ, ప్రసాద్, ఓబయ్య, లక్ష్మీదేవి, మధు, హరి పాల్గొన్నారు. **పుల్లంపేట :** ప్రజా రక్షణభేరిని జయప్రదం చేయాలని సిపిఎం నాయకులు ఎం.జయ రామయ్య, శ్రీలక్ష్మి పిలుపునిచ్చారు స్థానిక బస్టాండ్ వద్ద పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ ఈ నెల 3వ తేదీన మదనపల్లెలో నిర్వహించే బహిరంగ సభకు తరలిరావాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు శివ కుమార్‌రాజు, ప్రాజెక్టు గౌరవ అధ్యక్షులు వనజ కుమారి, నాగలత, అంగన్వాడీ కార్యకర్తలు రోజ, శ్రీదేవి, ఎన్.పార్వతి, ఆశలత, వై.రమాదేవి, ఆశ వర్కర్స్ ప్రమీల, ఆదిలక్ష్మి పాల్గొన్నారు.

రాష్ట్రంలో అభివృద్ధి శూన్యం :'బత్యాల'

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్ : రాష్ట్రంలో గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో నివసిస్తున్న పేదలందరికీ స్థలాలు మంజూరు చేసి గృహాలు నిర్మించి వారి చేతిలో తాళం పెడతామని చెప్పిన జగన్ ఇంతవరకు ఒక్క ఇల్లు కూడా పూర్తి చేయకుండా పేదల చెవిలో పూలు పెట్టారని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్యాల చంగల్రాయుడు విమర్శించారు. మంగళవారం టిడిపి కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి 20 లక్షలు గృహాలను మంజూరు చేస్తే ఆ ఇళ్లను తామే మంజూరు చేసినట్టుగా ప్రజలను మభ్యపెడుతూ కాలయాపన చేశారే తప్ప పేదలకు ఒక్క ఇల్లు కూడా కట్టించలేదని ఆరోపించారు. టిడిపి హాయంలో ఎన్టీ రామారావు ప్రతి పేదవారికి కూడు, గూడు, గుడ్డ, విద్య, వైద్యం అనే నినాదంతో రాష్ట్రాన్ని అభివృద్ధి చేశారన్నారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలందరూ చంద్రబాబును సిఎంగా చేస్తే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని తెలిపారు.

నిబంధనలకు విరుద్ధంగా రహదారి నిర్మాణం

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్ : అమ్మచెరువుమిట్ట వద్ద జాతీయ రహదారి హైవే అలైన్మెంట్‌కు వ్యతిరేకంగా జాతీయ రహదారిని మలుపు తిప్పుతూ నిర్మాణం చేస్తున్నారని సిపిఐ నాయకులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి కె.మురళి మాట్లాడుతూ అమ్మాచెరువుమిట్ట డౌన్‌లో జాతీయ రహదారి నిర్మాణ పనులు హైవే అలైన్మెంట్‌కు పూర్తి విరుద్ధంగా జరుగుతున్నాయని ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. అధికారులు స్పందించి హైవే అథారిటీ ఇచ్చిన మార్కింగ్ ప్రకారం రహదారి నిర్మాణం చేయకపోతే రోజువారీ ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో జైభీం భారత్ పార్టీ నాయకులు కోన భాస్కర్, సుధాకర్ నాయుడు పాల్గొన్నారు.

ఓటు హక్కుపై విద్యార్థులకు అవగాహన

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్ : 18 ఏళ్ల నిండిన ప్రతి ఒక్కరూ ఓటు రిజిస్టర్ చేసుకొని బాధ్యత యుతమైన పౌరుడిగా ఓటు హక్కు వినియోగించుకోవాలని జనసేన పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి డాక్టర్ మైఫోర్స్ మహేష్ అన్నారు. ఫస్ట్ ఓట్ ఫర్ జనసేన కార్యక్రమంలో భాగంగా మంగళవార ప్రయివేట్ కళాశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించారు.

పనుల్లో నాణ్యత తప్పనిసరి

ప్రజాశక్తి - రాయచోటి : ప్రభుత్వం రహదారుల నిర్మాణానికి ప్రత్యేక చర్యలు చేపడుతుందని కలెక్టర్ గిరీష పి ఎస్, రాయచోటి ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి లు పేర్కొన్నారు .మంగళవారం రాయచోటి - చిత్తూరు ప్రధాన రహదారి నుంచి దిగువ అబ్బవరం ఎంఐసి లేఅవుట్‌కు నిర్మిస్తున్న బిటి రోడ్డు నిర్మాణ పనులను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం రహదారుల నిర్మాణానికి అధిక ప్రాధాన్యతనిస్తూ రోడ్ల నిర్మాణాలు చేపడుతుందన్నారు. జిల్లాలో రోడ్ల నిర్మాణాలకు సంబంధించి భూసేకరణ ప్రక్రియ కూడా వేగవంతంగా జరుగుతోందన్నారు. రోడ్ల నిర్మాణాలు పూర్తయితే ఆప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. ప్రస్తుతం రాయచోటి ప్రధాన రహదారి నుంచి దిగువ అబ్బవరం ఎంఐజి లేఅవుట్‌కు నిర్మిస్తున్న బిటి రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించి రోడ్డు నిర్మాణ పనులు పది కాలాలపాటు ఉండేటట్లు నాణ్యతగా నిర్మించాలని సంబంధిత కాంట్రాక్టరుకు సూచించారు. కార్యక్రమంలో తహశీల్దార్ ప్రేమంత్ కుమార్, ఆర్అండ్‌బి అధికారులు పాల్గొన్నారు.

లబ్ధిదారులకు రేషన్‌కార్డును అందజేస్తున్న కమిషనర్ మనోహర్

కొత్తరేషన్ కార్డులు మంజూరు

ప్రజాశక్తి-బి.కొత్తకోట

నగర పంచాయతీ పరిధిలోని ఒకటో సచివాలయం పరిధిలో రేషన్‌కార్డులు రాక తీవ్ర ఇబ్బందులు పడుతున్న లబ్ధిదారులకు కన్వీనర్ గుమ్మడి సలాం చాంద్‌బాషా ప్రత్యేక చొరవతో కొత్త రేషన్ కార్డులు మంజూరు చేశారు. మంగళవారం నగర పంచాయతీ కమిషనర్ పి.ఆర్ మనోహర్, డిటి మొహమ్మద్ అన్సారి, లబ్ధిదారులకు ఈ కార్డులను అందించారు. ఈ సందర్భంగా లబ్ధిదారుల్లో ఒకరైన డి.శ్రావణి, టి.లక్ష్మీదేవి, జి.శైలజ, పి.పల్లవి నజియా, పి.సోని, వి.సుగుణ, ఎస్.ముంతాజ్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో అర్హత ఉన్న రేషన్ కార్డులు రాలేదని, ఈ ప్రభుత్వంలో రేషన్ కార్డు లేదని ఒకటో సచివాలయం కన్వీనర్ గుమ్మడికాయల చాంద్‌బాషాకి తెలపడంతో ఈ విషయాన్ని మాజీ ఎంపిపి ఖలీల్‌అహ్మద్ దృష్టికి తీసుకెళ్లి లబ్ధిదారులకు నూతన రేషన్‌కార్డు మంజూరు చేయించారన్నారు. వైసిపి పట్టణ అధ్యక్షుడు సిఆర్ చిన్ని కృష్ణ, చాంద్‌బాషా, వైసిపి నాయకులు టి.జనార్దన, సంపత్‌కోట మహమ్మద సాదిక్ ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నారు. ఈ సందర్భంగా కన్వీనర్ చాంద్‌బాషా మాట్లాడుతూ కుల, మత, రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలను సిఎం జగన్ అందిస్తున్నారని చెప్పారు. స్థానిక ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తున్నారని కొనియాడారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు షేక్ ముజీర్, వైసిపి మాజీ మండల అధ్యక్షుడు జాఫర్‌బాషా, సచివాలయ సిబ్బంది మౌలా, వివిఓ హైదర్ స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

తేక్వాండో కిట్ వితరణ

ప్రజాశక్తి-పుల్లంపేట

తేక్వాండో కిట్‌ను పాఠశాలకు అందిస్తున్న ధర్మేశ్వర్

మండల పరిధిలోని ఆదర్శ పాఠశాలలో చదువుకున్న పూర్వపు విద్యార్థి ధర్మేశ్వర్ రూ.13 వేలు విలువ చేసే తేక్వాండో కిట్‌ను మంగళవారం పాఠశాల ప్రిన్సిపల్ లీలా శ్రీహరి, పీడీ నేలకం రేశ్వరరావు ఆధ్వర్యంలో పాఠశాలకు వితరణ ఇచ్చారు. ఈ సందర్భంగా విద్యార్థి మాట్లాడుతూ తాను ఈ పాఠశాలలో చదువుకొని మంచి మార్కులతో పాస్ అయ్యానని, ప్రతి విద్యార్థి కూడా ఉన్నత శిఖరాలను అధిరోహించినప్పుడు తాను చదువుకున్న పాఠశాలకు ఏదో ఒక విధంగా సహాయ సహకారాలు అందించినప్పుడే విద్యార్థులు, గ్రామం, అభివృద్ధి చెందు తాయని తెలిపారు. కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

దూర విద్యలో ప్రవేశాలు ప్రారంభం

ప్రజాశక్తి-పెద్దమండ్యం

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2023-2024 సంవత్సరం పదవ తరగతి, ఇంటర్మీడియట్ దూరవిద్యలో చదువు కొనుటకు అడ్మిషన్లు ప్రారంభం అయ్యాయని సైద్ అమీర్ పేర్కొన్నారు. అనివార్య కారణాలు వలన పది, ఇంటర్మీడియట్ చదువుకొనని వారు దూర విద్య విధానం ద్వారా అర్హత సాధించి ప్రభుత్వ పత్రాలు పొందవచ్చునని పేర్కొన్నారు. ఎస్‌సి, ఎస్‌టి విద్యార్థులు రూ.1100, బిసి జనరల్ విద్యార్థులు రూ.1400 చెల్లించి అడ్మిషన్లు పొందవచ్చని పేర్కొన్నారు. రిజిస్ట్రేషన్ ఫీజు రూ.200 అదనంగా చెల్లించాలని పేర్కొన్నారు. మరిన్ని వివరాలు కోసం ప్రధాన ఉపాధ్యాయులు సైద్ అమీర్ పాఠశాల సిబ్బంది సంప్రదించాలని పేర్కొన్నారు.

ప్రజలకు అవగాహన కల్పిస్తున్న తహశీల్దార్ భాగ్యలత

హక్కుల గురించి తెలుసుకోవాలి

ప్రజాశక్తి-కలికిరి

ప్రతి ఒక్క పౌరుడు తమ హక్కులపై అవగాహన కలిగి ఉండాలని తహశీల్దార్ భాగ్యలత ప్రజలకు సూచించారు. పౌరహక్కుల దినోత్సవం సందర్భంగా స్థానిక కురవపల్లి దళితవాడలో ప్రజల హక్కులు, సమాజం పట్ల వారి బాధ్యత గురించి వివరించారు. ఈ సందర్భంగా అంటరానితనం రూపుమాపాలని, బాల్య వివాహాలను ప్రోత్సహించరాదని, ప్రతి ఒక్కరూ సమాజంలో తమ విలువలను పెంచుకొనే విధంగా ప్రవర్తించాలని అన్నారు. కార్యక్రమంలో ఎఎస్ఐ మధుసూదనా చారి, ఎంపిడిఓ గంగయ్య, రెవెన్యూ సిబ్బంది, అంగన్వాడీ వర్కర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

మాజీ జడ్జిపై కేసు నమోదు

బి.కొత్తకోట : బి.కొత్తకోటకు చెందిన మాజీ న్యాయమూర్తి రామకృష్ణపై తిరుపతి సిఐడి పోలీసులు కేసు నమోదు చేశారు. గతంలో హైకోర్టు జడ్జిలు. పోలీసులపై అనుచిత వ్యాఖ్యలు చేసినందు కుగాను జడ్జి రామకృష్ణకు సిఐడి పోలీసులు నోటీసులు జారీ చేశారు. నాలుగు వారాల్లోపు వివరణ ఇవ్వాలని పేర్కొన్నారు.

పారిశుధ్య పనులకు చర్యలు

- ప్రజాశక్తి వార్తకు స్పందన

గాలివీడు : 'డంపింగ్ యార్డులు తలపిస్తున్న వ్యర్థాలు' అనే శీర్షికతో సోమవారం ప్రజాశక్తి పత్రికలో ప్రచురితమై వార్తకు అధికారుల నుంచి స్పందన లభించింది. పంచాయతీ కార్యదర్శి సురేష్‌కుమార్ తన సిబ్బందిని హెచ్చరించి బాలికల ఉన్నత పాఠశాల వీధిలో ఉన్న వ్యర్ధపదార్థలను తొలగించేందుకు చర్యలు చేపట్టారు.

CHANGE OF NAME

I, SHAIK SHADADI, Wife of SHAIK AKBAR BASHA, holder of Indian Passport No. S5780864 issued at RIYADH on 11-04-2018, resident of Door No. 39/1010-B, S.N. Colony, Rayachoty, Annamayya District, Andhra Pradesh, India has changed my name from SHAIK SHADADI to SHAIK GULAB JAN in all my dealfng and documents, I will be known by name of GULAB JAN (given name) and SHAIK (surname).

CHANGE OF NAME

I, MAKALA AKBAR BASHA, Son ol MAKALA KAMAL BASHA, holder of Indian Passport No. S5780864 issued at RIYADH on 11-04-2018, resident of Door No. 39/1010-B, S.N.Colony, Rayachoty, Annamayya District, Andhra Pradesh, lndia has Changed my name from MAKALA AKBAR BASHA to SHAIK AKBAR BASHA in all my dealing and document, I will be known by name ol AKBAR BASHA (given name) and SHAIK (surname).

మహారాజశ్రీ రాయచోటి సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

H.M.O.P.No. 101/2022

వీరమల్లు ప్రభావతి, W/o వి.ప్రభాకర్, D/o బాలిశెట్టి లక్ష్మీ నారాయణ, R/o గాజులపేట, H/o గోపగుడిపల్లె గ్రామము, రామాపురం మండలం, అన్నమయ్య జిల్లా.

...పిటిషనర్

Vs

వీరమల్లు ప్రభాకర్, S/o సుబ్బరాయుడు, R/o డోర్‌నెం. 1/73, కల్పనాయునిచెరువు, H/o అగ్రహారం గ్రామము, మరియు పోస్టు, రామాపురం మండలం, అన్నమయ్య జిల్లా.

...రెస్పాండెంటు

ప్రకటన

పై నెంబరు దావాలో పిటిషనర్, రెస్పాండెంటు అయిన నీ పైన Divorce కొరకు గాను HMOP దాఖలు చేసియున్నది. నీకు ఏమైన ఆక్షేపణలు ఉన్న యెడల 13-12-2023వ తేదీన ఉదయం 10.30 గం॥లకు సదరు కోర్టులో హాజరై నీ యొక్క ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనంతట నీ పరోక్షమున తీర్మానించబడును అని ఇందుమూలముగా ఖండితముగా తెలియజేయడమైనది.

//By Order of the Court//

ఉదయగిరి రామాంజనేయులు
జి.సి.యస్.రాయుడు
పిటిషనర్ తరపు వకీలు, రాయచోటి

పెండింగ్ పనులను పూర్తి చేయండి

ప్రజాశక్తి-కలకడ

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా మండలంలో చేసిన పనులలో పెండింగ్‌లో ఉన్న పనులను పూర్తి చేయించాలని ఎపిడి రవికుమార్ సిబ్బందిని ఆదేశించారు. మంగళవారం మండల కేంద్రమైన కలకడ మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధి సిబ్బందితో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో ఉపాధి హామీ ద్వారా చేసిన పనులు పూర్తికాకుండా నిలిచిపోయిన వాటిని పూర్తి చేసి పెండింగ్ లేకుండా చూడాలని సిబ్బందిని ఆదేశిం చారు.కూలీలు అడిగినచోట పనులు కల్పించి వారికి ఉపాధి కల్పించవలసిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న కూలీలకు వంద రోజులు పని కల్పించి వారికి ఉపాధి కల్పన చేయాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాలలో ఉన్న ఇళ్ల పైన వర్షపు నీటిని వృధా చేయ కుండా వాటిని ఒడిసిపెట్టి భూమిలోకి ఇంకింపజేసి భూగర్భ జలాలను వృద్ధిపరిచేలా చర్యలు చేప ట్టాలని సూచించారు. ఉపాధి పనులను పూర్తి చేస్తామని సిబ్బందిచే ప్రతిజ్ఞ చేయించినట్లు తెలి పారు. కార్యక్రమంలో ఎపిఓ చెన్నకేశవులు, ఎఇ రామకృష్ణ ,టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

ఉపాధి సిబ్బందితో ప్రతిజ్ఞ చేయిస్తున్న ఎపిడి రవికుమార్

సామాజిక అంశాలపై విద్యార్థులకు అవగాహన

విద్యార్థులకు బహుమతులు అందిస్తున్న వెంకటరమణ

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

హెల్పింగ్ హ్యాండ్స్ సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం విద్యార్థులతో కొంతసమయం అనే కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు సామాజిక స్పృహ, పర్యావరణం, వైజ్ఞానిక స్పృహ, దేశ భక్తి, రక్తదానము, సేవా భావం, మానవతా విలువలు మొదలగు అంశాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. దేశం కోసం, సమాజం కోసం విద్యార్థులు, యువత ఎలాంటి చర్యలు చేపడతారనే అంశంపై విద్యార్థులకు ప్రసంగం పోటీలు నిర్వహించి వారికి బహుమతులు అందించారు. కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు రామాంజనేయులు, సుధాకర్ రాజు, వై.సుబ్రహ్మణ్యం, వెంకట్, రవిచంద్ర నాయుడు, హెల్పింగ్ హ్యాండ్స్ అధ్యక్షులు వెంకటరమణ, నీలపూజమణి, శరత్‌బాబు, మహేష్, ఇంటర్మీడియట్ విద్యార్థులు పాల్గొన్నారు.

ఎస్‌సి, ఎస్‌టి కేసును విచారించిన డిఎస్‌పి

ప్రజాశక్తి-గాలివీడు

మండల పరిధిలోని అరివీడు పంచాయతీ సింగవారిపల్లి, చిన్నమాలపల్లి చెందిన అప్పల భార్య లక్ష్మీదేవిని ఈనెల 15న పూల ఆంజనేయులు అనే వ్యక్తి కులంపేరుతో దూషించినట్లు కేసు నమోదైంది. ఈ కేసును విచారించేందుకు మంగళవారం డిఎస్‌పి మహబూబ్‌బాషా మాలపల్లికి వెళ్లి లక్ష్మీదేవి కుటుంబ సభ్యులను విచారించి వివవాలు అడిగి తెలుసు కున్నారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు మమత ఎంపిక

ప్రజాశక్తి-నందలూరు

వైఎస్‌ఆర్ జిల్లాలోని ప్రొద్దుటూరు మున్సిపల్ హైస్కూల్లో సోమవారం జరిగినటువంటి ఎస్ జి ఎఫ్ అండర్-17 బాలికల బాల్ బ్యాడ్మింటన్ పోటీల్లో మండలం లోని పాటూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 10వ తరగతి విద్యార్థిని మమత తన ప్రతిభను చాటి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన ట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మాధవిలత తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈనెల 4,5,6 వ తేదీల్లో నెల్లూరు జిల్లా ఆత్మకూరు నియోజకవర్గంలో జరగనున్న రాష్ట్రస్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీల్లో మమత పాల్గొంటున్నట్లు తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన మమతను పాఠశాల పీడి సుస్మిత, పిఇటి జగన్, ఉపాధ్యాయులు అభినందించారు. కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

మమతను అభినందిస్తున్న ప్రధానోపాధ్యాయులు

జాతీయ సమైక్యత అందరి బాధ్యత

ప్రజాశక్తి-రామాపురం

జాతి సమైక్యతను కాపాడడం కాపాడడం అది ఒక్కరి బాధ్యత ప్రధానోపాధ్యాయుడు ముజార్ హుక్ అన్నారు. మండలంలోని నీలకంఠావుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉర్దూ నందు మంగళవారం విద్యార్థులు, ఉపాధ్యాయులు ర్యాలీ నిర్వహించారు. ఈ సంద ర్భంగా ముజార్ హక్కు మాట్లాడుతూ జాతీయ సమైక్యత కోసం సర్దార్ వల్లభాయి పటేల్ చేసిన కృషి అమోఘమని అన్నారు. **కలకడ:** త్యాగానికి సంస్కర ణలకు మారుపేరుగా సర్దార్ వల్లభాయ్ పటేల్‌ను ఆద ర్శంగా తీసుకో వాలని ఎంపిపి శ్రీదేవి రవికుమార్ తెలిపారు. మండల ప్రజా పరిషత్ కార్యాల యంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ జన్మదినాన్ని ఘనంగా నిర్వహిం చారు. ఎంపిడిఓ పరమేశ్వర్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కమలాకర్‌రెడ్డి ఎపిఓ చెన్న కేశవ లు, మండల కన్వీనర్ మోహన్ రాజా, మండల పరషత్ సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొ న్నారు. **లక్కిరెడ్డిపల్లి :** సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకొని మండల కేంద్రం లోని శ్రీ వెంకటేశ్వర జూనియర్ కళా శాలలో సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి కళాశాల ప్రిన్సిపల్ వేంపల్లి రామ్మోహన్ రెడ్డి, ఎన్ ఎస్ఎ యూనిట్ అధికారి ఎస్.వి కృష్ణారెడ్డి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ప్రతి ఒక్కరూ సమైక్యతా భావంతో మెలగా లన్నారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు సహదేవరెడ్డి, కళ్యాణి, సుందర్ రావు, అనూష అధ్యాపకేతర సిబ్బంది కిషోర్ పాల్గొన్నారు. **మదనపల్లె అర్బన్:** స్థానిక ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో జాతీయ సమైక్యతా దినోత్సవాన్ని కళాశాల ప్రిన్సిపల్ గోపతి బాలకృష్ణ అధ్యక్షతన ఘునంగా నిర్వహించారు. ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ సేగు రెడ్డప్పరెడ్డి, అధ్యాపకులు, ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్లు మదనపల్లి పట్టణంలో ర్యాలీ నిర్వహించారు.

చంద్రబాబు బెయిల్‌పై టిడిపి సంబరాలు

రాజంపేట :జగన్‌మోహన్‌రాజు ఆధ్వర్యంలో సంబరాలు జరుపుకుంటున్న టిడిపి శ్రేణులు

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు మధ్యంతర బెయిల్ మంజూరు నేపథ్యంలో మంగళవారం రాజంపేట పట్టణంలో సంబరాలు అంబరాన్ని అంటాయి. నియోజకవర్గ ఇన్‌ఛార్జి బత్యాల చంగల్రాయుడు ఆధ్వర్యంలో ర్యాలీగా వెళ్లి బాణసంచా కాలుస్తూ, మిఠాయిలు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు. రాజంపేట పార్లమెంటు అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు ఆధ్వర్యంలో ఎన్టీఆర్ విగ్రహం వద్ద బాణాసంచా కాల్చి, ఎన్టీఆర్ విగ్రహానికి గజమాలవేసి టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అక్రమ కేసులు పెట్టి చంద్రబాబు నాయుడును అరెస్టు చేసినప్పటికీ న్యాయం ఎదుట నిజం గెలిచిందని తెలిపారు. కార్యక్రమంలో నియోజకవర్గంలోని పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. **కలకడ :** చంద్ర బాబు మధ్యంతరం బెయిల్‌పై విడుదల కావడంతో మండలంలోని టిడిపి, కార్యకర్తలు అభిమానులు సంబరాలు నిర్వహించ ుకున్నారు. తెలుగు తమ్ముళ్లు మండల కేంద్రమైన కలకడ నడిరోడ్డు పైన టపాకా యలు పేల్చి, కేక్‌కట్ చేసి శుభాకాంక్షలు తెలియజే సుకున్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ రైతు ఉపాధ్య క్షులు రవి ప్రకాష్ నాయుడు, మాజీ జడ్‌పిటిసి తిరుపతి నాయుడు, మాజీ మండల అధ్యక్షులు మద్దిపట్ల వెంకటరమణ నాయుడు, దగ్గుపాటి వెంకటేశ్వరరావు, మాజీ సర్పంచ్ బరకం శ్రీనివాసులురెడ్డి ,మండల పార్టీ మైనార్టీ అధ్యక్షులు కరీముల్లా బాషా, పట్టణ అధ్యక్షులు జిలానిబాషా, కాంతారావు, జనార్ధన్ నాయుడు, జిరాక్స్ అల్లి పాల్గొన్నారు. **నిమ్మనపల్లి :** మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు స్కిల్ స్కాం కేసులో హైకోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేయడంపై మండలం లోని టిడిపి నాయకులు బాణాసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు. కార్యక్రమంలో టిడిపి తెలుగు యువత మండల అధ్యక్షులు చిన్నబాబు, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. **పీలేరు :** బాబుకు న్యాయస్థానం నాలుగు వారాల పాటు మధ్యంతర బెయిల్ మంజూరు చేయడంతో పట్టణంలోని శ్రీ వివేకానంద సర్కిల్లో టిడిపి శ్రేణులు సమావేశమై టపాకాయలు కాల్చి ఆనందాన్ని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మండల స్థాయి పార్టీ నాయకులు, అధిక సంఖ్యలో పాల్గొని తమకున్న అభిమానాన్ని చాటుకున్నారు. **మదనపల్లె అర్బన్ :** నియోజకవర్గ ఇన్‌ఛార్జి దొమ్మలపాటి రమేష్ అదేర్యంలో టిడిఎ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుకి మధ్యంతర బెయిల్ ప్రకటించటంతో పార్టీ శ్రేణులతో ఉత్సాహంగా ర్యాలీ నిర్వహించారు. ప్రధాన కూడళ్లలో భాణసంచ కాల్చి వేడుకలు నిర్వహించారు.

పెద్దమండ్యం : నియోజకవర్గ ఇన్‌ఛార్జి, మాజీ ఎమ్మెల్యే శంకర్‌యాదవ్ సూచనలతో పెద్దమండ్యం మండల కేంద్రంలో మండల అధ్యక్షులు జిట్టా వెంకటరమణ ఆధ్వర్యంలో మూడు రోడ్డుల కూడలిలో బాణా సంచాపెద్ద ఎత్తునకాల్చి, కేక్ కట్ చేసి, స్వీట్లు పంచి సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో తెలుగు యుత అధ్యక్షులు నారా గంగాధర్, యూనిట్ ఇన్‌ఛార్జిలు నటరాజ్‌నాయక్, రఘునాదయాదవ్, రైతు విభాగ అధ్యక్షులు తుమ్మల మహేశ్వర, గ్రామ అధ్యక్షులు పెద్దన్న, బబ్జాన్ , రామాంజులు తులసిదర్ నాయుడు, నారా శ్రీనివాసులు,భరత్, సుబ్బిరామిరెడ్డి పాల్గొన్నారు. **ములకలచెరువు :** మండల కన్వీనర్ సిద్ద అధ్వ ర్యంలో జాతీయ రహదారిపై తెదేపా భారీ ఎత్తున బాణాసంచా పేల్చి స్వీట్లు పంచిట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుట్ర రాజకీయాలు చేసి చంద్రబాబు ఆరెస్ట్ చేయడం సరికాదన్నారు. కార్యక్రమంలో నాయకులు కెవి రమణ, కట్టా హరి, రమణ మూర్తి, ఆదినారాయణ, ఆదిమూర్తి పాల్గొన్నారు. **రైల్వేకోడూరు :** టిడిపి జాతీయ అధ్యక్షులు చంద్రబాబు బెయిల్‌పై జైలు నుంచి విడుదలైన సంద ర్భంగా టిడిపి శ్రేణులు ఆనందోత్సాహాలతో సంబరాలు జరుపుకున్నారు. టిడిపి ఇన్‌ఛార్జి కస్తూరి విశ్వనాథనాయుడు, సీనియర్ నాయ కులు, పారిశ్రామికవేత్త మాచినేని విశ్వేశ్వర నాయుడు, మాజీ ఎంపిపి వెంకటేశ్వర రాజు, మాజీ జడ్‌పిటిసి నాయుడోరి రమణ, కమతం నాగరాజు బాణాసంచా కాల్చి, రంగులు చల్లుకొని సంబరాలు జరుపుకున్నారు. **లక్కిరెడ్డిపల్లి :**చంద్ర బాబుకు మధ్యంతర బెయిల్ రావడంతో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కాలాడి ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో టిడిపి నాయకులు, కార్య కర్తలు సంబ రాలు జరుపుకున్నారు. కార్యక్ర మంలో మాజీ సర్పంచ్ చెంద్రా యుడు, రాఘవేంద్ర, గౌస్ పీర్, గురుస్వామి పాల్గొన్నారు. **రామాపురం :** టిడిపి అధినేత చంద్రబాబుకు బెయిల్ మంజూరు కావడంతో మం డల టిడిపి నాయకులు, కార్యకర్తలు సంబరాలను జరుపు కున్నారు. ఈ సందర్భంగా చిట్లూరు సరస్వతిపల్లె, రాచపల్లి హసనాపురం, కసిరెడ్డి గారిపల్లి, గోపగుడపల్లి కుమ్మరపల్లి. తదితర గ్రామాలలో టిడిపి నాయకులు పటాకులు కాల్చి సంబరాలు జరుపుకున్నారు. నాయకులు రామకృష్ణ గౌడ్, మదన మోహన్ రెడ్డి. రాంబశిరెడ్డి, ఆజాం, రామ్మోహన్ రెడ్డి పాల్గొన్నారు. **గాలివీడు :** చంద్రబాబుకు బెయిల్ రావడంతో మండలంలోని టిడిపి నాయకులు కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు. అక్రమ అరెస్టులతో ఏమి చేయలేరన్నారు.చంద్రబాబు బెయిల్ మంజూరుకావడం హర్షణీయమన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బి.కె మహమ్మద్ రియాజ్, కేడియం లక్ష్మయ్య, కొండ్రెడ్డి శ్రీకాంత్‌రెడ్డి, కుమార్‌రెడ్డి, సత్యారెడ్డిపాల్గొన్నారు. **రాయచోటి :** చంద్రబాబు నాయుడు రాష్ట్రానికి ఎంతో శుభప్రదమని మాజీ ఎమ్మెల్యే ఆర్.రమేష్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు బెయిల్‌పై విడుదలైన సందర్భంగా సంతోషం వ్యక్తం చేస్తూ టపాసులు పేల్చి, స్వీట్స్ పంచుతూ ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో టిడిపి పట్టణ రూరల్ అధ్యక్షులు బోనమల ఖాదరవల్లి, మురికినాటి వెంకటసుబ్బారెడ్డి, జడ్పిటిసి మాజీ జడ్పిటిసి నర్సారెడ్డి టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు. చంద్రబాబు విడుదలపై టిటిడి పాలక మండలి మాజీ సభ్యులు సుగువాసి ప్రసాద్ బాబు కార్యకర్తలతో కలిసి ప్రత్యేక ప్రార్థన చేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు మయాన ఇర్షాద్ ఖాన్, ఖాదర్‌హుసేన్, ఖలీల్,బాషా, నవాజ్, ఫరూక్, షకీల్, వాజిద్, సయ్యద్, అన్వర్, జవీద్, ఎర్రమస్తాన్, ఫిరోజ్ సాధిక్, జమాల్, ఖాదర్‌బాషా, బాషా, సైపుల్లా, కరామత్, షబ్బీర్, సుగవాసి శ్రీనివాసులు, లాయర్ సతీష్ రెడ్డి,మన్నూరు రాజశేఖర్, పసుపులేటి నాగేంద్ర, ఏనుగుల విశ్వనాథ, కిషోర్ చౌదరి, మంత్రి రెడ్డయ్య, మన్నెర రామాంజనేయులు పాల్గొన్నారు. ఎస్‌ఎన్ కాలనీలో మండిపల్లి భవన్ వద్ద టిడిపి నియోజకవర్గ నాయకులు మండపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో చంద్రబాబు నాయుడుకు బెయిల్ మంజూరు కావడంపై స్వీట్లు పంచుకొని సంబరాలు జరుపుకున్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న లక్ష్మి ప్రసాద్‌రెడ్డి

మహిళలు ఆర్థికాభివృద్ధి చెందాలి

ప్రజాశక్తి-వీరబల్లి

స్వయం సహాయక సంఘాలు తమ పొదుపులు వంద శాతం ఉపయోగించుకొని ఆర్థికాభివృద్ధి చెందాలని డిఆర్‌డిఎ ఫైనాన్స్ మేనేజర్ లక్ష్మీ ప్రసాద్ రెడ్డి అన్నారు. మంగళవారం వైఎస్ఆర్ క్రాంతి పథం కార్యాలయంలో సిబ్బంది సమీక్షా సమావేశంలో మాట్లాడుతూ పొదుపు సంఘాలు దాచుకున్న పొదుపులు మొదటి ప్రాధాన్యత కింద సభ్యులు వాడుకోవడంలో సమావేశాలలో అవగాహన కల్పించాలని సిబ్బందిని కోరారు. సంఘాలలో జరిగే జమలు, చెల్లింపులు ఎప్పటికప్పుడు పుస్తకాల్లో నమోదు చేయించాలన్నారు. స్త్రీనిధి ఎజియం ఉదయ్‌కుమార్ మాట్లాడుతూ బకాయిలు ఎక్కువగా ఉన్న సంఘాలకు ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు వసూళ్లు పెంచాల న్నారు. బకాయిలు అధికంగా ఉండడం వల్ల కొత్త రుణాలు మంజూరు చేయడం సాధ్యంకాదన్నారు. వైఎస్ఆర్ చేయూత ఎపియం వెంకటరమణ మాట్లాడుతూ చేయుత ద్వారా లబ్దిపొందిన వారికి జీవనోపాధుల కల్పనలో సిబ్బంది చొరవ చూపాలని అన్నారు. హెచ్‌ఎన్‌డి ఎపియం ఖైజర్ మాట్లాడుతూ గ్రామ సమాఖ్యల సమావేశాలకు ఆరోగ్య కార్యకర్తల ద్వారా మహిళల ఆరోగ్య సమస్యలపై చర్చించాలన్నారు. కార్యక్రమంలో ఎటిఎం ఖాదరవల్లి, సిసిలు క్రిష్ణయ్య, కుల్లాయప్ప, శుభద్రమ్మ, వెంకటలక్ష్మి, నాగేంద్ర,ఆకౌంటెంట్లు చంద్రశేఖర్ రాజు,మరియమ్మ పాల్గొన్నారు.

అరవపల్లెలో పవనన్న ప్రజాబాట నిర్వహిస్తున్న జనసైనికులు

జనసేనతోనే రాష్ట్రాభివృద్ధి : 'మలిశెట్టి'

ప్రజాశక్తి-నందలూరు

జనసేన పార్టీతోనే రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని రాజంపేట జనసేన పార్టీ ఇన్‌ఛార్జి మలిశెట్టి వెంకటరమణ పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని నాగిరెడ్డిపల్లి పంచాయతీ అరవపల్లెలో లో 117వ రోజు పవనన్న ప్రజాబాట కార్యక్రమాన్ని నిర్వహించి జనసేన పార్టీ రూపొందించిన కరపత్రాలను, పార్టీ సిద్ధాంతాలను, ఆశయాలను, గాజు గ్లాసు గుర్తులు ప్రజల్లోకి తీసుకెళ్లారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనసేనాని పవన్‌కల్యాణ్ కల్మషం లేని రాజకీయ నేతని,ప్రజలకు మంచి చేయాలనే ఉద్దేశ్యంతోనే ప్రజల కోసం పోరాటం చేస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర చేనేత కార్యదర్శి రాటాలరామయ్య, జనసేన నాయకులు గురువిగారి వాసు, భాస్కర పంతులు, చౌడయ్య, పోలిశెట్టి శ్రీని వాసులు, కిషోర్,వెంకటసుబ్బయ్య, జడ్డ శిరీష, మాధవి పాల్గొన్నారు.

క్రైం కార్నర్

ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాధితుడు

పట్టపగలే యువకుడిపై హత్యాయత్నం

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

పట్టణంలోని కొత్త ఇండ్లలో నివాసమున్న భవన కార్మికునిపై కొందరు యువకులు దాడి చేసి పెట్రోలు పోసి హత్యా యత్నానికి పాల్పడిన సంఘ టన జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. మదనపల్లి మండలం కొత్త ఇండ్లు రంగారెడ్డి కాలనీలో కాపురం ఉంటున్న కాకర్ల ఆంజనే యులు కుమారుడు కె.ప్రవీణ్‌కుమార్(35) భవన కార్మికునిగా పని చేస్తూ భార్య పిల్లలను పోషించుకుంటున్నారని తెలిపారు. ప్రవీణ్‌కుమార్ మద్యం సేవించి తిడుతుంటాడనే కారణంతో అదే వీధిలో నివాసమున్న కుమార్, అంజిలు ఊరికి సమీపంలోని ఎలకపల్లి కుంట వడ్డిపల్లి గుట్టలోకి తీసుకెళ్లి దాడి చేసి పెట్రోలు పోసి హత్యాయత్నం చేసేందుకు ప్రయత్నించినట్లు తెలిపారు. ఈ ఘాతుకానికి పాలపడిన నిందితులు అక్కడ నుంచి పారిపోతుండగా స్థానికంగా ఉన్న కొందరు గమనించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారని చెప్పారు. వారు వెంటనే ఘటనా స్థలం వద్దకు చేరుకుని అపస్మారక స్థితిలో ఉన్న ప్రవీణ్‌కుమార్‌ను స్థానిక జిల్లా ఆస్పత్రికి తరలించారని పేర్కొన్నారు. ఆస్పత్రి అత్యవసర విభాగం డాక్టర్లు పరీక్షించి అతని పరిస్థితి విషమంగా ఉందని మెరుగైన వైద్యం కోసం తిరుపతికి వెళ్లాలని రెఫర్ చేశారని అన్నారు. ఘటన సమాచారం అందుకున్న రూరల్ సిఐ సత్యనారాయణ, ఎస్ఐ సుధాకర్ ఆస్పత్రికి చేరుకుని బాధితుల కుటుంబ సభ్యులతో మాట్లాడి కేసు నమోదు చేసి దర్యాప్తు చేసున్నట్లు తెలిపారు.

పేకాట రాయుళ్లు అరెస్టు

ప్రజాశక్తి-కలకడ

మండలంలోని కోటగుడిబండ పంచాయతీ గుడిబండ సమీపంలో ఉన్న మామిడి చెట్టు కింద పేకాట ఆడుతున్న పేకాట రాయుళ్లను అరెస్టు చేసి వారి వద్ద నుంచి రూ.4340నగదును, పేక ముక్కలను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ తిప్పేస్వామి తెలిపారు. ఈ దాడులలో గుడిబండ పంచాయతీ గుడబండకు చెందిన కృష్ణయ్య, గుర్రంకొండ మండలం నడిమి కంద్రిక చెందిన ప్రభాకర్, కె.వి.పల్లి మండలం గువ్వల గూడెంకు చెందిన బసిరెడ్డిలు పేకాట ఆడుతున్నట్లు గుర్తించి, వారిని అదుపులోకి తీసుకున్నామని అన్నారు. వారి వద్ద నుంచి నగదును స్వాధీనం చేసుకుని, అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరిచినట్లు ఎస్ఐ తెలిపారు. ఈ దాడులలో పోలీసు సిబ్బంది ప్రతాప్, సుబ్బయ్య ,తాతయ్య హెూంగార్డులు నాగిరెడ్డి, రమేష్, గురవయ్య పాల్గొన్నట్లు తెలిపారు.

కాలువలో పడి విఆర్ఒ మృతి

ప్రజాశక్తి-నందలూరు

ప్రమాదవశాత్తూ కాలువలో పడి విఆర్ఒ మృతి చెందిన సంఘటన నందలూరులో చోటు చేసుకుంది. మన్నూరు సిఐ పుల్లయ్య, ఎస్సై మహమ్మద్ అబ్దుల్ జహీర్ తెలిపిన వివరాల మేరకు.మండల కేంద్రం లోని బస్టాండు నుంచి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వెళ్లే దారిలోని కాలవలో పడి విఆర్ఒ అవసాని వెంకటేశ్వర్లు (46) ప్రమాదవశాత్తు పడి చెందాడని తెలిపారు. మృతుడు రాజంపేట సాయినగర్ కు చెందిన వాడని, గతంలో పొత్తపి విఆర్ఒగా పనిచేశారని, ప్రస్తుతం ముద్దనూరులో విఆర్ఒగా పని చేస్తున్నట్లు తెలిపారు. సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించినట్లు తెలిపారు. ఈ ఘటనపై కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

మృతి చెందిన విఆర్ఒ వెంకటేశ్వర్లు